**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 20.04.2021

# రెమిడిసివర్ బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టాలి

## రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలి

ముఖ్యమంత్రి, మంత్రులకు, సీఎస్‌కు ఇతర వీఐపీలకు కూడా వ్యాధి సోకింది. ఇది తీవ్రమయితే రాష్ట్రానికి, ప్రజలకు అనేక కష్టాలు పెరుగుతాయి. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో మల్టిపుల్ కేసులతో చేరుతున్న రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. మరణాల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతున్నది. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిబంధనలకు మించి ఇబ్బడి ముబ్బడిగా వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నారు. రెమిడిసివర్ మందుల ఎగుమతిని నిషేధించడంతో పాటు, ధరలు తగ్గించి అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఎగుమతి నిలుపుదల చేసిన తర్వాత నిల్వలు సరిపోవాలి కానీ వాటిని బ్లాక్ చేయడంటే రాష్ట్ర ప్రభుత్వ విఫలం కొట్టొచ్చినట్టు కనపడుతున్నది. కరోనా వైరస్ కట్టడికి ఉపయోగించే రెమిడిసివార్ ఇంజక్షన్స్ మరియు మందులు కృత్రిమ కొరత సృష్టించి ప్రజలనుండి వేల రూపాయలు దోస్తున్నారు. రెమిడిసివర్ మందుల కొరకు డీలర్స్, మెడికల్ షాపుల వద్ద రోగుల కుటుంబ సభ్యులు గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడుతున్నారు. 30వేల నుండి 50వేలు బ్లాకులో రెమిడిసివర్ అమ్ముతున్నప్పటికీ ప్రభుత్వం దీన్ని నియంత్రించడం లేదు. డ్రగ్స్ కంట్రోల్, విజిలెన్స్, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తతతో ఉండి ఉత్పత్తి నుండి పంపిణీ వరకు బ్లాక్ జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు సరిపోవడం లేదని, కరోనా వైరస్‌ను కంట్రోల్ చేసే దిశగా ప్రభుత్వ జోక్యం ఇంకా పెరగాలని, లేనట్టయితే మేము జోక్యం చేసుకుంటామని హెచ్చరించడం పరిస్థితి తీవ్రతకు అద్ధంపడుతోంది. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని అవసరమైన రోగికి రెమిడిసివర్ దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర స్థాయిలో విపత్తు కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్ర సరిహద్దుల మూత మరియు కరోనా మొదటివేవ్‌లో వలే కోవిడ్ నివారణ మాన్యువల్‌ను అమలు చేయాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి